సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

- పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి
- సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం

విద్యానగర్, జూన్ 24 : వానకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలు, మున్సిపాలిటీల్లో శానిటేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని నివారించాలని, మురుగు గుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రజలు ఇండ్ల వద్ద పరిశుభ్రత పాటించాలని, బయట ఆహారం తీసుకోవద్దని తెలిపారు. గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్‌ను అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ప్రైవేట్ హాస్పిటళ్ల నిర్వాహకులు వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి కాకుండా ఏజెన్సీ వారికి అప్పగించాలని పేర్కొన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీపీవో రవీందర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ అంజన్‌రావు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

ప్రైవేట్ హాస్పిటళ్ల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రైవేట్ హాస్పిటళ్ల రిజిస్ట్రేషన్లపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రైవేట్ హాస్పిటళ్లకు సంబంధించి అన్ని నిర్ధారించుకున్న తర్వాతనే రిజిస్ట్రేషన్ అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. హాస్పిటళ్ల నిర్వాహకులు అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించాలని ఆదేశించారు. పెండింగ్‌లో పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, మాస్ మీడియా అధికారి రంగారెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు రామ్ కిరణ్, కార్యదర్శి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

కరీంనగర్‌రూరల్, జూన్ 24: హౌసింగ్ బోర్డు కాలనీలోని గ్రంథాలయంలో రేఖాసాగర్ (ఐవీఎఫ్)రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రేఖారాణి, డాక్టర్ నలువాల భవ్య.. సంతానలేమితో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు, పంపిణీ చేశారు.

బొమ్మనపల్లిలో కాపర్ వైర్ చోరీ

చిగురుమామిడి, జూన్ 24: బొమ్మనపల్లి గ్రామంలో కత్తుల పెద్ద చంద్రయ్య, దరిపెల్లి వీరస్వామి అనే రైతుల వ్యవసాయ బావుల వద్ద గల రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్‌ను దొంగలించారు. పోలీసులు ప్రత్యేక నిఘా వేసి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరారు.

విద్యార్థినులకు పుస్తకాల పంపిణీ

కమాన్‌చౌరస్తా, జూన్ 24 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు ప్రిన్సిపాల్ కే రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల లైబ్రేరియన్ రామ్మోహన్, అధ్యాపకులు సతీశ్ రెడ్డి, నయీముద్దీన్, పూజ, మాధవి లత, వెంకట్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

చాన్స్ బిట్

★ బోయిన్‌పల్లి మండలంలోని ఇండ్లకు దగ్గరలో, 100 ఫీట్ల మేన్‌రోడ్‌కు 2వ బిట్ 29 గుంటల స్థలము మార్కెట్ రేటు కంటే తక్కువ ధరలో అమ్మబడును. సంప్ర: సెల్: 9908315760.
NTK-319932

CHANGE OF NAME

★ I, ARRAM SHEKAR, R/o. 3-6, Village Chekkapalle, Mandal Vemulawada, Dist. Rajanna Sircilla, TS. Henceforth shall be known as ERRAM SHEKAR.
NT-325921

★ I, CHETPELLI MADHU, S/o. Rajamallaiah, R/o. 6-14, Village Jayavaram, Mandal Vemulwada, Dist. Rajanna Sircilla. Henceforth shall be known as CHETTIPELLI MADHU.
NT-325921

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

దరఖాస్తులు జాస్తి.. పరిష్కారం నాస్తి

అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

- ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ
- రికార్డుస్థాయిలో 312 అర్జీల స్వీకరణ
- పెరుగుతున్న సమస్యలు
- పరిష్కారంలో అధికారుల జాప్యం

కలెక్టరేట్, జూన్ 24: నిరుపేదలు, సామాన్యుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించే దిశగా కొనసాగుతున్న ప్రజావాణికి వారం వారం దరఖాస్తుల సంఖ్య పెరుగుతున్నా.. వాటి పరిష్కారం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందనే విమర్శలు వస్తున్నాయి. ఏళ్లకేళ్లుగా సమస్యలు పెండింగ్‌లో ఉంటుండగా, ఉన్నతాధికారులకు తమ గోడు విన్నవించుకుంటే న్యాయం జరుగుతుందనే భావనతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్న బాధితులు, తమ ఫిర్యాదులకు ఎలాంటి స్పందన లభించడం లేదని వాపోతున్నారు. అయినా, ఆశతో తిరిగి మరో వారం వచ్చి తమ బాధలను అధికారులకు చెప్పుకొంటుండటం షరా మామూలుగా మారింది. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులపై ఉన్నతాధికారులు సత్వరమే స్పందిస్తున్నా, కిందిస్థాయి యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 312 మంది తమ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు. వీటిలో అత్యధికంగా గతంలో పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినవే ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుస్తున్నది. ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ ఆయా విభాగాల అధికారులకు అప్పగించి, సత్వరమే పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఆర్‌డీవోలు కుందారపు మహేశ్వర్, రమేశ్‌బాబు, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కుల పెద్దలపై చర్యలు తీసుకోండి

ముదిరాజ్ కులానికి చెందిన నన్ను, నా కుటుంబాన్ని కుల పెద్దలు అకారణంగా కుల బహిష్కరణ చేసి, మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. కుల చిట్టి చెల్లించడంలో జాప్యం చేశాననే సాకుతో పండుగలు, పబ్బాలకు కూడా తమ కుటుంబాన్ని హాజరుకానివ్వడం లేదు. గతంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదు. దీనిపై కొంతమంది గ్రామస్తులతో కులపెద్దలను అడిగిస్తే, రూ.50వేలు కుల సంఘానికి, రూ.10వేలు వారి విందు ఖర్చులకు చెల్లిస్తే, తిరిగి కులంలో చేర్చుకుంటామన్నారు. కుల సంఘ పెద్దలపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలి.

–కొలిపాక దేవేందర్, అన్నారం, మానకొండూర్ మండలం

నాకు న్యాయం చేయండి

ఆర్నకొండ గ్రామ శివారులో సుమారు 50 ఏళ్ల క్రితం నేను భూమి కొనుగోలు చేసిన. అందులో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబంతో కలిసి జీవిస్తున్న. 2017లో మా భూమిపై కన్నేసిన అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు మా కుటుంబాన్ని బెదిరించి, భూమికి కంచె వేశారు. దీనిపై పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. కలెక్టర్ జోక్యం చేసుకుని నాకు న్యాయం చేయాలి.

–ఐతరవేని మల్లయ్య, రాగంపేట, చొప్పదండి మండలం

కూలిన బ్రిడ్జి వెంటనే నిర్మించాలి

జగిత్యాల–కరీంనగర్ ప్రధాన రహదారిపై గల వెదిర గ్రామ రోడ్డుపై కూలిన బ్రిడ్జి స్థానంలో వెంటనే కొత్తది నిర్మించాలె. జాతీయ రహదారిపై నుంచి నిత్యం వందలాది వాహనాలు వెళ్తుండగా, ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు సత్వరమే స్పందించాలె. ప్రమాదాలు జరుగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలె. లేకుంటే గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్‌కు తరలి వస్తాం..ఆందోళన చేస్తాం

–వెన్న రాజమల్లయ్య, కాంగ్రెస్ నాయకుడు, వెదిర

ఎమ్మెల్యే సంజయ్ పదవికి రాజీనామా చేయాలి

మానకొండూర్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, నాయకులు

- బీఆర్ఎస్ జెండాపై గెలిచి పార్టీ మారడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు
- కరీంనగర్‌లో జగిత్యాల ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనానికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు

కార్పొరేషన్, జూన్ 24: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు రాజకీయ భిక్ష పెట్టిందే కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని కాదని కాంగ్రెస్ పార్టీలో చేయడం దురదృష్టకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కు సిగ్గు ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్, పోలీసుల మధ్య కొద్ది సేపు తోపులాట జరిగింది. అనంతరం బీఆర్ఎస్ నాయకులు సంజయ్‌కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ జెండాపై గెలిచిన సంజయ్ దమ్ముంటే ఎమ్మెల్యే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలువాలని సవాల్ చేశారు. పార్టీకి ద్రోహం చేసే వారిని గ్రామాల్లో తిరుగనిచ్చేది లేదని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిపొందిన ఎమ్మెల్యేలు, ఇప్పుడు తమ స్వార్థం కోసం పార్టీ మారుతున్నారని విమర్శించారు. ఇలాంటి వారికి భవిష్యత్తు లేకుండా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వాల రమణారావు, కుర్ర తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు ఆరె రవి, చేతి చంద్రశేఖర్, గడ్డం ప్రశాంత్‌రెడ్డి, సంపత్, చుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ నియోజకవర్గంలో..

మానకొండూర్/ తిమ్మాపూర్/ గన్నేరువరం/ శంకరపట్నం, జూన్ 24: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పార్టీ మార్పుపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లెమీద చౌరస్తాపద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో, తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అలుగునూర్ చౌరస్తాలో, గన్నేరువరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మానకొండూర్ గ్రామాధ్యక్షుడు పిట్టల మధు, నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, నాయకులు నామాల శ్రీనివాస్, దండబోయిన శేఖర్, పిండి సందీప్, బొల్లం అనిల్, గోపు ఈశ్వర్‌రెడ్డి, వెల్మరెడ్డి సత్యనారాయణరెడ్డి, శశి తదితరులు పాల్గొన్నారు. అలుగునూర్‌లో రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ లేగల వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, నాయకులు పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, వడ్లూరి శంకర్, రాజేందర్, వేల్పుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మలను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, సీనియర్ నాయకులు మోత్కూరి సమ్మయ్య, రంజిత్‌రావు, బొజ్జ రవి, మేకల కుమార్, పార్థసారథి, భూమ సంపత్, వీరస్వామి, సత్యం పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్లు, అధ్యాపకులు

హుజూరాబాద్, జూన్ 24: ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో హుజూరాబాద్ కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470మార్కులకు గానూ గుండేటి నాగలక్ష్మీప్రసన్న, భాష బోయిన ప్రణీత, జెల్ల వినూత్న అనే ముగ్గురు విద్యార్థినులు 467 మార్కులు, మూగల శ్రీవర్ధన్ 466మార్కులు సాధించి సత్తా చాటారు. బైపీసీలో 440మార్కులకు బొరగాల వైష్ణవి 437, జంపాల హర్షిణి 435 మార్కులు, సీఈసీలో 500మార్కులకు తంగెళ్ల వైష్ణవి 458మార్కులు, పార్థమ్ జ్యోతి 451 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్లు, అధ్యాపకులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఆలస్యంగా వచ్చి పరీక్షకు దూరమైన అభ్యర్థిని

కమాన్‌చౌరస్తా, జూన్ 24: టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షకు ఆలస్యంగా హాజరైన అభ్యర్థినిని అధికారులు అనుమతించక పోవడంతో అక్కడే ఆందోళనకు దిగింది. జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష రాసేందుకు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బంక శోభ సోమవారం ఉదయం 10 గంటలకు వచ్చింది. అయితే అభ్యర్థి 10 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోకి వచ్చిందని టీజీపీఎస్సీ అధికారులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. దీంతో తన జీవితం నాశనం చేశారని రోదిస్తూ అధికారులపై పోలీసులకు ఫిర్యాదు చేసి, కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టేందుకు వెళ్లింది.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవీఆర్

మానకొండూర్ రూరల్, జూన్ 24: పచ్చునూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పారునంది సంపత్ ఇటీవల మృతి చెందగా, సోమవారం అతడి కుటుంబ సభ్యులను పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావుతో పాటు జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్ పరామర్శించారు. వారి వెంట పార్టీ గ్రామాధ్యక్షుడు రామంచ ప్రవీణ్, నాయకులు రాజేందర్‌రెడ్డి, కల్వల రవి, పారునంది సందీప్, శశి ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్‌రూరల్, జూన్ 24: దుబ్బపల్లి గ్రామంలోని చామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 1998–1999 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో గంగయ్య, మాధవి, వెంకటరమణ, విష్ణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమం'

గన్నేరువరం, జూన్ 24: మండలంలో మానేరు వాగుపై వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు బ్రిడ్జి సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందని అధ్యక్షుడు సంపత్ కుమార్ తెలిపారు. మాదాపూర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ, కొందరు తప్పుడు కమిటీలు వేసి ఉద్యమాన్ని ఆపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే బ్రిడ్జి సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు చెప్పారు.

క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

వీణవంక/ జమ్మికుంట, జూన్ 24: క్రీడా పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి 4వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 26న వీణవంక మండలంలోని విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని ఎంఈవో విడపు శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. అలాగే జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల విద్యార్థులకు ఆయా మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానాల్లో నేటి నుంచి 26 వరకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ పేర్కొన్నారు. 1–09–2015 నుంచి 31–08–2016 మధ్య జన్మించి, ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న బాల, బాలికలు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, గత సంవత్సరం మార్కుల జాబితా, డేట్‌ఆఫ్‌బర్త్ సర్టిఫికెట్స్ జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఎంపిక పోటీలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

జాతీయస్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపిక

కమాన్‌చౌరస్తా, జూన్ 24: జిల్లా కేంద్రంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన శుభశ్రీ సాహు న్యూఢిల్లీలో జరుగనున్న ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్ నేషనల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు ఎంపికైంది. శుభశ్రీ తన మార్గదర్శి లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో వినూత్న ప్రాజెక్ట్ 'మల్టీ ఫంక్షనల్ ఎకో ఫ్రెండ్లీ ఆగ్రో మెషిన్'ను ప్రదర్శించి, రాష్ట్రస్థాయికి ఎంపికైంది. రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో మొత్తం 260 మంది విద్యార్థులు పాల్గొనగా, జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డు ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుంచి శుభ శ్రీ ప్రాజెక్ట్ సహా మొత్తం రాష్ట్రం నుంచి 26 ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థినిని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు అభినందించారు.

పారమిత విద్యార్థిని శుభశ్రీని అభినందిస్తున్న చైర్మన్ ప్రసాదరావు తదితరులు

నగరంలో 'వ్యాల్యూగోల్డ్' సేవలు

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న వాల్యూ గోల్డ్ సంస్థ ప్రతినిధులు

విద్యానగర్, జూన్ 24 : వాల్యూ గోల్డ్ సంస్థ కరీంనగర్ వేదికగా బంగారం కొనుగోలు చేసే వాహన సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఈ నెల 24 నుంచి 27 వరకు నగరంలోని రెవెన్యూ గార్డెన్స్ వేదికగా బంగారం కొనుగోలు చేసే వాహనం ప్రజలకు అందుబాటులో ఉండనుంది. సోమవారం వాల్యూ గోల్డ్ ఆపరేషన్స్ మేనేజర్ కే వినయ్ కుమార్ వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. ఎవరైనా తమ బంగారం తీసుకువచ్చి నాణ్యత పరీక్ష చేసుకోవచ్చని, అధిక విలువ కోసం బంగారం కరిగించి, విక్రయించడం ద్వారా తక్షణమే డబ్బును పొందొచ్చని తెలిపారు. అలాగే గోల్డ్‌లోన్‌లో ఉన్న బంగారాన్ని విడిపించి, మార్కెట్ రేటుకే కొని, గరిష్ఠ విలువతో ఆర్థిక భద్రత కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎస్ పవన్, వాల్యూ గోల్డ్ సిబ్బంది గంగాధర్, బద్రి, తరుణ్, మారుతీ రావు, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేట్' దోపిడీని అరికట్టాలి

కమాన్‌చౌరస్తా, జూన్ 24: 'ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి. ఫీజులను నియంత్రించాలి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి. సకాలంలో పుస్తకాలు పంపిణీ చేయాలి' అని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్ల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా ఇంతవరకు పాఠ్యపుస్తకాలు ఎందుకు ఇవ్వలేదో..? చెప్పాలని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అటెండర్, స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు పూర్తిగా వ్యాపార కేంద్రాలుగా మారాయని, లక్షల ఫీజులు వసూలు చేస్తున్నా, యూనిఫాం, బుక్ పేరిట వేలకు వేలు దండుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే తమ డిమాండ్ల సాధనకు బంద్‌కు పిలుపునిచ్చినట్లు చెప్పారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో 12వ స్థానంలో జిల్లా

కమాన్‌చౌరస్తా, జూన్ 24 : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం విడుదల కాగా, రాష్ట్రంలో జిల్లా 12వ స్థానంలో నిలిచింది. ఇందులో జిల్లాలో మొదటి సంవత్సరంలో ఇంప్రూమెంట్, సప్లిమెంటరీ కలిపి 9,443 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 5922 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే, ద్వితీయ సంవత్సరంలో సప్లిమెంటరీ పరీక్షకు 4,282 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,501 మంది ఉత్తీర్ణులయ్యారు.

కనుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మేయర్, జడ్పీ అధ్యక్షురాలు, తదితరులు

కమాన్‌చౌరస్తా, జూన్ 24 : జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్ హరిహరక్షేత్రం ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకుడు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. నగర మేయర్ వై సునీల్ రావు,అపర్ణ దంపతులు, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు కనుమల్ల విజయ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాల